3న భూపాలపల్లికి మంత్రులు

- గాంధీనగర్ వద్ద ఇండస్ట్రీయల్ పార్కుకు శంకుస్థాపన
- వంద పడకల ఆసుపత్రిలో ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

2

www.aksharadarbar.com
గురువారం 01, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :152 | పేజీలు : 05 | వెల : 05

భూమాతగా ధరణి పోర్టల్

- కొత్త రేషన్ కార్డుల జారీకి పచ్చజెండా
- అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డుతోపాటు ఆరోగ్యశ్రీ కార్డు..
- జాబ్ క్యాలెండర్‌కు గ్రీన్‌సిగ్నల్
- రేపు అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

02

తెలంగాణ స్టేట్ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు రేపు (శుక్రవారం) అసెంబ్లీ వేదికగా జాబ్ కాలెండర్‌పై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. అంతేగాక.. రాష్ట్రంలో అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు జారీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. అర్హులైన ప్రతి పేదవాడికీ తెల్ల రేషన్ కార్డుతోపాటు ఆరోగ్యశ్రీ కార్డు అందించాలని నిర్ణయించారు. ఈమేరకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేశారు. ధరణి పోర్టల్‌ను భూమాతగా పేరు మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. క్రీడాకారులు నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు హైదరాబాద్‌లో ఇంటి స్థలం కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేయాలని, మూసీ నదీ ప్రక్షాళనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తొలుత వయనాడ్ మృతులకు నివాళులర్పించిన మంత్రి మండలి అనంతరం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. - అక్షరదర్బార్, హైదరాబాద్

మార్కెటింగ్ శాఖలో బదిలీలు

- వరంగల్ ఆర్జేడీగా శ్రీనివాస్
- డీడీఎంగా పద్మావతి

02

వైబ్రెంట్ కళాశాలలో దారుణం

- ఉరేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య
- కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన
- కళాశాలలో ఫర్నిచర్ ధ్వంసం..
- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

05

కాంగ్రెస్‌లోనే బండ్ల !

- గద్వాలఎమ్మెల్యేతో మంత్రి జూపల్లి మంతనాలు
- పార్టీ, ప్రభుత్వంలో ప్రాధాన్యం ఉంటుందని బుజ్జగింపులు

05

తూర్పులో బీఆర్ఎస్‌కు షాక్..

- కారు దిగిన మరో ముగ్గురు కార్పొరేటర్లు
- కొండా మురళి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

05

నిరీక్షణకు తెర

- ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్‌సిగ్నల్
- రాష్ట్రాలకు అధికారం ఉంటుందంటూ చరిత్రాత్మక తీర్పు
- 6:1 మెజార్టీతో ఆమోదం తెలిపిన రాజ్యాంగ ధర్మాసనం
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డి
- అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రకటన
- ప్రభుత్వానికి సహకరిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

04